# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 17 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | 17-4-2025 | వెల : రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## చైనాపై విరుచుకుపడ్డ అమెరికా..

245 శాతానికి దిగుమతి సుంకం పెంపు

న్యూయార్క్ ఏప్రిల్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్): డ్రాగన్ దేశం చైనాపై అగ్రరాజ్యం అమెరికా విరుచుకుపడింది. వాణిజ్య యుద్ధం నేపథ్యంలో మరోసారి పంజా విసిరింది. చైనా దిగుమతి వస్తువులపై సుంకాన్ని 245 శాతానికి అమెరికా పెంచేసింది. తమ వస్తువులపై ప్రతీకారంగా చైనా దిగుమతి సుంకాలు పెంచిన నేపథ్యంలో ఈ చర్యకు దిగినట్లు శ్వేతసౌధం వెల్లడించింది. అమెరికా ఫస్ట్ ట్రేడ్ పాలసీ విధానంలో భాగంగా .. ఇటీవల ట్రంప్ దిగుమతి సుంకాన్ని పెంచిన విషయం తెలిసిందే.

-మిగతా 2 లో



# యూనివర్సిటీ భూముల పై సర్కార్‌కు చెంపదెబ్బ

## కంచగచ్చిబౌలి భూములపై సుప్రీం సీరియస్

- సుప్రీం మార్గదర్శకాలు విస్మరించి చెట్ల నరికివేతపై ఆగ్రహం
- ఆ భూముల్లోనే తాత్కాలిక జైలు నిర్మించి అధికారులను వేస్తాం
- నాలుగు వారాల్లో పునరుద్ధరణ నివేదిక సమర్పించాలని ఆదేశం
- స్టేటస్ కొనసాగుతుందని వెల్లడి...విచారణ మే 15కు వాయిదా



న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్): కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద

-మిగతా 2 లో



## జపాన్ చేరుకున్న సీఎం రేవంత్

వివిధ అంశాలపై రాయబారి, తమిళ ఎంపీలతో సీఎం రేవంత్ చర్చ

హైదరాబాద్, ఏప్రిల్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్): : వారం రోజుల పర్యటన నిమిత్తం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం జపాన్ చేరుకుంది. అక్కడి భారత రాయబారి శింబు జార్జ్.. సీఎం, అధికారులకు ఆతిథ్య విందు ఇచ్చారు. టోక్యోలోని వందేళ్ల నాటి ఇండియా హౌజ్‌లో ఇచ్చిన విందులో సీఎం రేవంత్ బృందంతో పాటు- పలువురు తమిళనాడుకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. వివిధ అంశాలపై రాయబారి, తమిళ ఎంపీలతో సీఎం రేవంత్ చర్చించారు. సీఎం రేవంత్‌రెడ్డి.. గురువారం టోక్యోలోని సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ.. జెట్రో, జపాన్ బయో

-మిగతా 2 లో



## కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదు

- మోడీకి భూములపై తప్పుడు సమాచారం
- స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకారం వెళతాం: శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఏప్రిల్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్): కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదని, మోడీకి భూములపై తప్పుడు సమాచారం ఇచ్చారని, స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకాం వెళతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు

-మిగతా 2 లో




## తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

➢ఈదురు గాలులతో వర్షం పడే అవకాశం

హైదరాబాద్, తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం,

-మిగతా 2 లో

## రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవాలి



- రాష్ట్రాన్ని నిలబెట్టండి..దేశం నిలబడుతుంది
- ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక దృష్టి సారించండి
- గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల అప్పుల కుప్ప
- అభివృద్ధి చేసుకుంటూనే ముందుకు సాగుతున్నాం
- అమరావతి, పోలవరం, బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులతో చంద్రబాబు భేటీ

అమరావతి ఏప్రిల్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్): రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవాలని 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈరోజు చేసే

-మిగతా 2 లో

## వ్యవసాయరంగంలో ఏఐ

చీడపీడలు,ప్రకృతి వైపరీత్యాల్లో రైతులకు హెచ్చరిక

అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్ ఏప్రిల్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్): వ్యవసాయ రంగంలో ఏఐ వినియోగం చాలా అవసరమని, ఈ దిఘా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు , డైరెక్టర్ గోపి తదితరులతో

-మిగతా 2 లో

# దేశాన్ని లూటీ చేసిన నెహ్రూ కుటుంబం



- దేశాన్ని అవినీతిమయంగా చేశారు
- కాంగ్రెస్ హయాంలోనే నేషనల్ హెరాల్డ్ కేసు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్): నెహ్రూ కుటుంబం దేశాన్ని లూటీ చేసిందని.. అంతేకానీ.. దేశానికి ఆ కుటుంబం ఏం చేయలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఆ క్రమంలో దేశాన్ని అవినీతిమయంగా మార్చిన విషయం మనం చూస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నేషనల్ హెరాల్డ్ కేసు వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోపాటు- ఆ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై మంత్రి జి.కిషన్ రెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. బుధవారం

-మిగతా 2 లో




## సుప్రీం తీర్పును స్వాగతించిన బీఆర్ఎస్

ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలన్న కేటీఆర్

హైదరాబాద్, కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలను భారత రాష్ట్ర సమితి స్వాగతం తెలిపింది.ఇది ప్రభుత్వానికి గుణపాఠం కావాలని అన్నారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు.

-మిగతా 2 లో



## సోనియా,రాహుల్‌లపై ఈడీ కేసు

నేడు ఈడీ కార్యాలయం ముందు ధర్నా: పీసీసీ

హైదరాబాద్, ఏప్రిల్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్): సోనియా, రాహుల్‌లపై ఈడి కేసులకు నిరసనగాటీ-పీసీసీ ఆధ్వర్యంలో గురువారం ఈడీ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్లు చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ వైఖరిని నిరసిస్తూ.. రేపు ఉదయం 10 గంటలకు ఈడీ కార్యాలయం వద్ద

-మిగతా 2 లో

# యూనివర్సిటీ భూములపై సర్కార్‌కు చెంపదెబ్బ

(మొదటి తరువాయి)

ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలని అన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగుతుందని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరఫున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు-, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు- కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో

# రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవాలి

(మొదటి తరువాయి)

ప్రతి సాయం అది భారత్‌ను నిలబెడుతుందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించాలని... స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలన్నారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులతో సీఎం సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం అధికారులకు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఇక, సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు లాంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు- చేశారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి వివరించారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. నేడు మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంసలు కురిపించింది. దీనిపై ప్రధానికి వివరించారా అని 16 ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలను ఉంచారు. అలాగే అమరావతి నిర్మాణంపై వీడియో ప్రజంటేషన్‌ను 16వ ఆర్థిక సంఘానికి చూపించారు. ఆపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా దిగజారింది, ఏ విధంగా రాష్ట్రానికి 16వ సంఘం సాయం చేయాల్సి ఉంది అనే విషయాన్ని సీఎం వివరించారు. అలాగే కేంద్రం ఇచ్చే సాయం మరింత పెంచేలా సిఫార్సులు చేయాలని కోరారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వారికి సీఎం వివరించినట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై కూడా ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు, చైర్మన్‌కు స్పెషన్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీలపై 16వ ఆర్థిక సంఘానికి వివరణ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం.. కేంద్ర సాయంపై ప్రధానంగా సీఎం చంద్రబాబు వివరించారు... ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఏపీని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితిపై సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ ఇచ్చారు.. గ్రామీణాభివృద్ధి.. పంచాయితీ రాజ్.. మున్సిపల్ శాఖలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సిఫార్సు చేయాల్సిందిగా సీఎం కోరారు.

# దేశాన్ని లూటీ చేసిన నెహ్రూ కుటుంబం

(మొదటి తరువాయి)

న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలో బొగ్గు, హెలికాప్టర్, బోఫోర్స్ కుంభకోణాలు లాంటివి ఎన్నో జరిగాయన్నారు. ఆ క్రమంలో జరిగిన మరో పెద్ద కుంభకోణమే నేషనల్ హెరాల్డ్ అని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు నేషనల్ హెరాల్డ్ స్థాపిస్తే.. దానిని దొడ్డి దారిన సోనియా, రాహుల్ గాంధీలకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీకి తరలించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడం సిగ్గు మాలిన చర్య అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. 2012లో నేషనల్ హెరాల్డ్ ఆస్తులపై దర్యాప్తు జరపాలంటూ సుబ్రమణ్య స్వామి పిటిషన్ వేశారన్నారు. అందులోభాగంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఆయన కేసు వేశారని తెలిపారు . అయినా.. కాంగ్రెస్ పార్టీ ఎందుకు ధర్నాలు చేస్తుందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వీరికి భయపడి కేసులు వెనక్కి తీసుకోవాలా? అని పార్టీని సూటిగా ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం దర్యాప్తు జరపాలని చెప్పిందని గుర్తు చేశారు. చేసిన తప్పులకు చెంపలు వేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఆయన సూచించారు. ప్రజలను తప్పుదారి పట్టించడంతోపాటు ఈడి కార్యాలయాల ముందు ధర్నా చేయడం మానుకోవాలని వారికి హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కుంభకోణాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని, సుప్రీంకోర్టు, హైకోర్టును తప్పుపట్టడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేసులు ఎందుకు వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆయన డిమాండ్ చేశారు. చట్టానికి వీరేమైనా చుట్టాలా అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఎందుకు ధర్నా చేస్తున్నారంటూ మండిపడ్డారు. తప్పు జరగలేదని కాంగ్రెస్ పార్టీ భూకయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసు కొట్టేయాలంటూ సుప్రీంకోర్టు,హైకోర్టు ఎందుకు వెళ్ళారని ఆయన ప్రశ్నించారు. ఇలా వెళ్లడం రాజ్యాంగబద్ధమైన సంస్థలను అవహేళన చేయడమేనని పేర్కొన్నారు. సోనియా, రాహుల్ గాంధీలు దేశం కోసం చేసిన పనులు కావన్నారు. వీరు బహిరంగ అవినీతికి పాల్పడ్డారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ పెట్టింది. ఈ కేసును ఏప్రిల్ 25వ తేదీన విచారణ జరపనున్నట్లు- ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. అయితే ఇదే కేసులో ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటలకే సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చడం గమనార్హం.

## సుప్రీం తీర్పును స్వాగతించిన బీఆర్ఎస్

(మొదటి తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయమని పేర్కొన్నారు.. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం అంటూ పేర్కొన్నారు. గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నదని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహారంలో ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ- మా పార్టీ వాదనను బలపరుస్తున్నదని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు- విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను పునరుద్ఘాటించారు. అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్‌గా మారాడని విమర్శించారు. పర్యావరణ విధ్వంసానికి... పర్యావరణ హత్యకు పాల్పడి తప్పించుకోలేరనే కనీస సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇకనైనా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు సీఎం రేవంత్ రెడ్డి తనను తాను మోసం చేసుకున్న విషయాన్ని అర్థం చేసుకుని పర్యావరణ విధ్వంసం ఆపాలని కోరారు.

## సోనియా,రాహుల్‌లపై ఈడీ కేసు

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ ధర్నాకు దిగనున్నట్లు- తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..ఈడీ ఛార్జిషీట్లలో సోనియా, రాహుల్ పేర్లను కక్ష పూరితంగా చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్ష సాధింపులను నిరసిస్తూ ధర్నా ఉంటు-ందని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన మనిలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మంగళవారం చార్జీషీటు- దాఖలు చేసింది. కాంగ్రెస్ ఓవర్ సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా, సుమన్ దూబేతో సహా మరికొందరు ముఖ్యనేతల పేర్లను కూడా చార్జిషీటు-లో పేర్కొంది. సోనియా, రాహుల్, ఇతర నాయకులు, యంగ్ ఇండియన్ అనే ప్రైవేటు-కంపెనీతో సహా పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు మనీలాండరింగ్ కు పాల్పడ్డారని, నేరపూరిత కుట్ర పన్నారని ఫిర్యాదులో ఈడీ ఆరోపించింది. ఏప్రిల్ 25న ఈ కేసు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు- ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు తెలిపింది.

## జపాన్ చేరుకున్న సీఎం రేవంత్

(మొదటి తరువాయి)

ఇండస్ట్రీ అసోసియేషన్, వివిధ సంస్థలతో సమావేశం కానున్నారు. సాయంత్రం తొషిబా ఫ్యాక్టరీని రాష్ట్ర బృందం సందర్శించనుంది. ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి గురువారం జపాన్ చేరుకోనున్నారు.

## చైనాపై విరుచుకుపడ్డ అమెరికా..

(మొదటి తరువాయి)

చాలా వరకు దేశాలపై సుంకాన్ని ఆయన పెంచారు. కానీ చైనాపై మాత్రం ఆ పెంపు మరీ ఎక్కువగా ఉన్నది.అమెరికా దిగుమతి సుంకాన్ని పెంచిన నేపథ్యంలో.. రెండు రోజుల క్రితం చైనా కూడా కీలక నిర్ణయం తీసుకున్నది. అమెరికా సంస్థ బోయింగ్ ఉత్పత్తి చేస్తున్న విమానాలను ఖరీదు చేయవద్దు అని తమ దేశ ఎయిర్‌లైన్స్ సంస్థలకు చైనా ఆదేశించిన విషయం తెలిసిందే. బోయింగ్ సంస్థ నుంచి విడిభాగాలు కూడా కొనుగోలు చేయరాదు అని చైనా తమ దేశ ఎయిర్‌లైన్స్ సంస్థలకు చెప్పింది. ఈ ప్రకటన వెలుబడిన మరుసటి రోజే అమెరికా ప్రతీకార చర్యకు పాల్పడింది. చైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై సుంకాన్ని 245 శాతానికి పెంచినట్లు వైట్‌హౌజ్ పేర్కొన్నది.

## తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

(మొదటి తరువాయి)

నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని తెలిపింది. కొన్ని జిల్లాల్లో బుధవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, మరికొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. రాగల మూడు రోజులు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందంది. నైరుతి బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టం నుంచి 1.5 కి.మీ.ఎత్తులో కొనసాగిన ఉపరితల ఆవర్తనం.. బలహీన పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. బుధవారం సైతం హైదరాబాద్ మహానగరంలో ఉదయం నుంచి ఎండలు మండిపోయాయి. మధ్యాహ్నం వరకు ఇదే పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. ఇక వాతావరణంలో తేమ శాతం బాగా తగ్గిపోయింది. ఇక నీటి ఎద్దడి సైతం ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురి చేస్తోంది. గురువారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

## కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదు

(మొదటి తరువాయి)


ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. గతంలోనే తాము సుప్రీం ఆదేశాలకు కట్టుబడి ఉంటామని చెప్పామన్నారు. అయితే ఈ విషయంలో విపక్ష బిఆర్ఎస్, బిజెపిలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్ర భాజపా నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే ఈ భూములపై ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారు. కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదు మాదని శ్రీధర్‌బాబు అన్నారు.నకిలీ వీడియోస్, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయి. భూముల విషయం కోర్టుల పరిధిలో ఉన్నందున ఏమీ మాట్లాడలేం అన్నారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం ముందుకు వెళ్తామన్నారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సర్వసాధారణం. ఆ భూముల్లో కూడా ఇలాగే వచ్చాయి అన్నారు. భాజపా, భారాస కలిసే కుట్ర పన్నుతున్నట్లు భావిస్తున్నాం.

## వ్యవసాయరంగంలో ఏఐ

(మొదటి తరువాయి)

సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఈ సంవత్సరం చేపట్టబోయే వివిధ పథకాలలో సాంకేతికత వినియోగించే దిశగా వివిధ సాంకేతిక కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ పంటలలో చీడపీడలను ముందుగానే గుర్తించి, రైతులను ముందుగానే అలర్ట్ ఇవ్వడం, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు జరిగే పంటనష్టంపై త్వరితగతిన అంచనావేయడం, పంటల కొనుగోళ్లకు సంబంధించి ముందుగానే దిగుబడులు అంచనా వేయడం అదేవిధంగా నమోదైన సాగువిస్తీర్ణాలను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా సరిపోల్చడం, ఇలా ప్రతీ అంశములోను ఏ.ఐ ని వాడుకొనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఆ దిశగా సాంకేతికతను జోడించి రైతులకు మేలు చేసే సాంకేతిక కంపెనీలతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉపగ్రహ ఛాయాచిత్రాల డాటాను వివిధ అవసరాలకు వాడుకొనే విధంగా వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయాలను కూడా భాగస్వాములను చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన ఇక్రిశాట్ మరియు అగ్రివాస్ కంపెనీ ప్రతినిధులు వివిధ రాష్ట్రాలలో సాంకేతికతను వినియోగించి వారు అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. ముఖ్యంగా చీడ పీడ లను ముందే గుర్తించి రైతులను అప్రమత్తం చేయడం, దిగుబడుల అంచనా, సర్వేనెంబర్ వారీగా సాగైన విస్తీర్ణం, మున్నగునవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. వ్యవసాయకార్యదర్శి గారు మాట్లాడుతూ, ఆయా కంపెనీలు సాంకేతిక సామార్థం, అమలు తీరు మరియు అవసరమయ్యే నిధులు, రైతులకు కలిగే ప్రయోజనం గురించి సమర్పించాల్సిందిగా ఆదేశించారు.

## తెలుగు పంచాంగం 17/4/2025,గురువారం



సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 6:02
సూర్యాస్తమయం: సాయంత్రం 6:28
తిథిజి
చతుర్థి: మధ్యాహ్నం 1:17 వరకు
పంచమి: మధ్యాహ్నం 1:17 నుండి రేపు సాయంత్రం 5:07 వరకు ?
నక్షత్రం
జ్యేష్ఠా: ఉదయం 5:55 నుండి రేపు ఉదయం 8:21 వరకు
అశుభ సమయాలు (దోషకాలాలు)
రాహుకాలం: మధ్యాహ్నం 1:49 - సాయంత్రం 3:22
యమగండం: ఉదయం 6:02 - 7:35
దుర్ముహూర్తం: ఉదయం 10:11 - 11:01, మధ్యాహ్నం 3:09 - 3:59
వర్జ్యం: మధ్యాహ్నం 12:05 - 1:51
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు)
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:50 - 12:40
అమృతకాలం: రాత్రి 10:38 - 12:23
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:25 - 5:13

## వ్యాన్ డ్రైవర్ కుటుంబానికి తోటి డ్రైవర్స్ ఉదారత



**జగిత్యాల టౌన్, ఏప్రిల్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** జగిత్యాల జిల్లా టౌన్ యూనియన్ వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తోటి డ్రైవర్ అయిన చిరంజీవి ఇటీవల ప్రమాదవశాత్తు డ్యూటీ చేస్తుండగా గుండెపోటుతో మరణించాడు. చిరంజీవి కుటుంబ దీనస్థితిని తెలుసుకున్న తనతో పని చేస్తున్న తోటి డ్రైవర్లు తన కూతురికి తమ వంతు సాయం 25000 రూపాయలు కూతురి పేరు మీద బుధవారం పిక్స్ డిపాజిట్ చేసి తమ ఉదారతను చాటారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా డ్రైవర్ వ్యాన్ యూనియన్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ రియాజ్, టౌన్ ప్రెసిడెంట్ గోవర్ధన్, శ్రీనివాస్ టౌన్ సెక్రెటరీ,పొలాస సుధాకర్ క్యాషియర్,వెంకటస్వామి,జగిత్యాల జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ బిరుదుల శ్రీనివాస్, సభ్యులు కే బాబు, కే నవీన్ కుమార్,ఎం నాగార్జున, కే గంగారం, మియా ఖాన్, అంజన్న నర్సింగరావు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ పోస్టర్లు విడుదల చేసిన టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులుగట్టు



**వనపర్తి,ఏప్రిల్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు రజతోత్సవ సభ పోస్టర్స్ విడుదల చేసిన జిల్లా అధ్యక్షులు,జిల్లా అధికార ప్రతినిధిలు. ఈ రోజు ఉదయం వనపర్తి మండలం అప్పాయి పల్లి గ్రామం కిర్య తండా, గుంత తండాలలో ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగబోవు రజతోత్సవ సన్నాహక సమావేశంకు జన సమీకరణలో భాగంగా పోస్టర్లు విడుదల చేశారు. ఇట్టి సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి. శ్రీధర్ మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ పుట్టి 25సంవత్సరాలు అయిన సందర్భంగా వరంగల్ నందు జరగబోవు రజతోత్సవ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రివర సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం సీనియర్ నాయకులు,రవి ప్రకాష్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు విష్ణు యాదవ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అద్వకేట్ అశోక్ రావు, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## రాయిగడ్డ విద్యార్థులకు ర్యాంకుల పంట




**వనపర్తి,ఏప్రిల్ 16( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):** వనపర్తి పట్టణము రాయగడ్డ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ర్యాంకుల పంట పండించి గురుకుల ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. 17 మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొనగా 11 మంది విద్యార్థులు తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో సీటు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రజ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని, స్థానిక వార్డు కౌన్సిలర్ కాగితాల లక్ష్మీనారాయణలు పాఠశాలను సందర్శించి, చిన్నారులకు మిఠాయి పంపిణీ చేశారు, సీట్లు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కన్నులపండువగా శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమరేశ్వర స్వామి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ





-విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి

**బివనపర్తి,ఏప్రిల్ 16( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** వనపర్తి పట్టణం పాత బజార్ 4వ వార్డ్ లో శ్రీ శ్రీ శ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమరేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం బుధవారం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా జగద్గురు శ్రీశ్రీ కాంతేంద్ర గురు స్వామి అమ్మవారి విగ్రహ ప్రతిష్టను వేద మంత్రాల మధ్య జరిపారు. నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఆలయ



కమిటీ సభ్యులు యజ్ఞంలో పాల్గొని పూజలు చేశారు. నూతన విగ్రహ ప్రతిష్టలో వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి పాల్గొని,ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు అడిగిన వెంటనే వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి రూ.3,50,000 విరాళం అందజేసినందుకు గుడి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మేఘా రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆలాగే తిరుమల మహేష్ విగ్రహ ప్రతిష్టకు రూ. 1లక్ష విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, అమ్మవారి అనుగ్రహంతో వనపర్తి ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, తిరుమల మహేష్, మాజి మున్సిపల్ వైస్ ఛైర్మెన్ బి.కృష్ణ,స్థానిక నాయకులు బొంబాయి మన్నెంకొండ,పరుశురాం,వాకిటి ఆదిత్య, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడికి చేయూతనిచ్చిన స్నేహితులు



**మోటకొండూరు,ఏప్రిల్ 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** మోటకొండూరు మండల కేంద్రంలోని వర్టూరు గ్రామంలో మిత్రునికి ఆర్థికంగా సహాయంగా నిలిచారు తోటి విద్యార్థులు. 2002-2003 ఆర్థిక సంవత్సరంలో చదువుకున్నటువంటి తోటి మిత్రుడు పల్లె పరమేష్ సతీమణి పావని అనారోగ్యం తో ఇటీవల మరణించగా వారికి తోటి బాల్య మిత్రులు మిత్రుడి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అదచేశారు. ఈ కార్యక్రమంలో బొట్ల శ్రీనివాస్, బొలగాని శ్రీధర్, మల్లిపెద్ది సంజీవరెడ్డి, వంగపల్లి దయాకర్, సూరపంగా శ్రీకాంత్ ,గాజుల భాను, భువనగిరి నర్సింగరావు, బొట్ల తిరుమలేష్, పల్లె మధు, మొగిలిపాక మధు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు జోరుగా ఏర్పాట్లు



**దేవరకొండ, ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నల్లగొండ జిల్లా దేవరకొండలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి ముఖ్యకార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈనెల 27న జరగనున్న భారీ బహిరంగ సభకు సంబంధించి ఏర్పాట్లపై చర్చించేందుకు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు సమావేశానికి హాజరయ్యారు. సభలో మాట్లాడిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, రమావత్ రవీంద్ర కుమార్, తెలంగాణ ప్రభుత్వం కృష్ణా జలాల వినియోగంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. చంద్రబాబు 72 శాతం కృష్ణా జలాలను వినియోగించుకున్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం 24 శాతం కూడా వినియోగించలేకపోయిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా మంత్రులు ఈ అంశంపై స్పందించకపోవడం దురదృష్టకరమని, బిఆర్ఎస్ పార్టీ ఈ సమస్యను ఎత్తి చూపినా పట్టించుకునే వారు లేరని వారు పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎండిపోతున్నా, ప్రభుత్వం చలనం లేకుండా ఉండడం బాధాకరమని వారు అన్నారు.

## వంగూరు మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వంగూరు, ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లిలో పిఏసిఎస్ రంగాపూర్ సెంటర్ ఆధ్వర్యంలో నేడు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్, వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి, భవానీ రెడ్డి, ఎం. సునీల్ కుమార్, రాములు నాయక్, చెవిటి వెంకన్న, నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, మెంబర్ సెక్రటరీ గోవింద్, సంధ్యారాణి, వ్యవసాయ అధికారి వెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండితు రావు, క్యామ్ మల్లయ్య, డిటి రాఘవేందర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, సింగల్ విండో సీఈవో విష్ణుమూర్తి, గ్రామపంచాయతీ సెక్రటరీ కిషన్, బాలస్వామి, శంకర్, రాజా రంగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం ద్వారా రైతులకు మరింత సౌకర్యం కల్పించబడుతుందని, వారి పంటలకు న్యాయమైన ధరలు అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం



**మహమ్మదాబాద్ ఏప్రిల్ 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల. గ్రామాలలో మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ఎమ్ నారాయణ. పిఎసిఎస్ చైర్మన్ గిరిమోని లక్ష్మీనారాయణ. వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె ఎం నారాయణ,పి ఎ సి ఎస్ చైర్మన్ గిరిమోని లక్ష్మీనారాయణ, ఏవో నరేందర్, పి ఎ సి ఎస్. సీఈవో ఆశన్న, ఏఈఓ మౌనిక, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి,ఏప్రిల్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి న్యూమార్కెట్ యార్డ్ లో మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఈ సందర్భంగా జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ.ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు వినియోగించుకోవాలని కోరారు రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని అన్నారు సన్న రకం క్వింటాల్ వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు వందల రూపాయలు బోనస్ ప్రకటించిందన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బం దులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యే క దృష్టి సారించాలన్నారు రైతులకు గన్ని సంచుల కొ రత, ఇతరత్రా సమస్యలు లేకుండా ప్రభుత్వం చూస్తుంది అన్నారు ఈ కొనుగోలు కేంద్రాలను రైతుల ప్రయోజనం కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు కార్యక్రమంలో వనపర్తి మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్

**-ముఖ్య అతిధులుగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**
**-శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి**



**షాద్ నగర్, ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా ఎనికైన దాసోజు శ్రవణ్ కుమార్ ఈరోజు శాసన మండలిలో చైర్మన్ గుత్తా సుకెందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధులుగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు,మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సిలు దాసోజు శ్రావణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియచేశారు ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగారకుంట నవీన్ కుమార్ రెడ్డి దాసోజు శ్రవణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియ జేస్తూ శాసనమండలిలో ప్రజా ప్రయోజనాల కోసం కలిసి పనిచేద్దాం అని శుభాకాంక్షలు తెలియ జేశారు.

## సకల విఘ్నాలను తొలగించే విఘ్న వినాయక... మమ్మల్ని చల్లంగా చూడవయ్యా స్వామి

**-సంకటహర చతుర్థి పురస్కరించుకొని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ వినాయక సేవా సమితి**



**షాద్ నగర్, ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సకల విఘ్నాలను తొలగించే విఘ్న వినాయక... మమ్మల్ని చల్లంగా చూడవయ్యా స్వామి అంటూ షాద్ నగర్ పట్టణంలోని స్థానిక శివ మారుతి దేవాలయంలో వినాయకునికి సంకటహర చతుర్థి పురస్కరించుకుని శ్రీ వినాయక సేవా సమితి అధ్యక్షుడు ఒగ్గు శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో ఆలయ పురోహితుడు సంతోష్ శాస్త్రి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సంకటహర చతుర్థి అనేది ప్రతిమాసం కృష్ణపక్షంలో నాలుగవ రోజు వచ్చే చవితి. ఈరోజు గణపతికి పూజలు చేసిన వారికి ఎలాంటి కష్టం అయినా హరించే రోజుగా చెప్పబడింది. ఈరోజు చాలామంది భక్తులు ఉపవాసముండి సంకట హర చతుర్థ గణేశ పూజ జరిపి చంద్ర దర్శనం జరిగిన తర్వాత వారి ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ కార్యక్రమంలో వినాయక సేవా సమితి అధ్యక్షుడు ఒగ్గు శ్రీకాంత్ గౌడ్ గడ్డం అంజనేయులు, గంతల నాగరాజు, శివ మారుతి గీతా మందిర దేవస్థాన కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, రేణుకుంట్ల కైలాష్ నాథ్, రేణికుంట్ల ప్రసాద్,రాజ్ గోపాల్, భార్గవి జనరల్ స్టోర్ శివ, ప్యాట శేఖర్, శ్రీకాంత్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## భర్త చిన్న కర్మ రోజు భార్య మృతి, ఏలువారిగూడెం లో విషాదం

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండలంలోని ఏలువారిగూడెంలో బుధవారం విషాదం చోటుచేసుకుంది. భర్త దిండు ఉపేందర్ సోమవారం మృతి చెందగా, బుధవారం కుటుంబ సభ్యులు చిన్నకర్మ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మృతుడి భార్య దిండు పద్మ బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందినది మూడు రోజుల వ్యవదిలో భర్త భార్యలు ఇద్దరు మృతిచెందదడంతో కుటుంబ సభ్యుల రోదనలు ఆ గ్రామ ప్రజలను సైతం కటంతడి పెట్టిస్తున్నాయి.

## ఆకుతోటపల్లి అంగన్వాడి పరిధిలో పోషణ పక్షం కార్యక్రమం



**ఆమనగల్లు, ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఈరోజు ఆకుతోటపల్లి అంగన్వాడి పరిధిలో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ రాధిక ముఖ్య అతిధిగా హాజరై, పౌష్టికాహారం మరియు చిరుధాన్యాల ప్రాముఖ్యతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఆమె తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి శిశువు ఆరు నెలల వరకు తల్లిపాలను అందుకోవడం ఎంతముఖ్యమో చెప్పారు. ఆరు నెలల తర్వాత శిశువులకు అనుబంధ ఆహారం ప్రారంభించడం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమానికి డాక్టర్ రచన సింగ్ మరియు హలీం సార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి, విటమిన్స్ మరియు ఈమునైజేషన్ అవసరాలను గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, సువర్ణ, అలీం, మరతమ్మ, మైనా, తదితరులు హాజరై కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటకి తీయటం కోసం, నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ సంప్రదించండి.
అన్ని వేళాల మీతో పాటు ఉంటుంది.
ఈమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# బార్ అసోసియేషన్ ఆఫ్ షాద్ నగర్ అదనపు జిల్లా కోర్టు నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



**షాద్ నగర్, ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
షాద్ నగర్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో గెలిచినటువంటి అభ్యర్థులు బుధవారం షాద్ నగర్ బార్ అసోసియేషన్ హాలులో ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమము రాజాశేఖర్ రాజు ఆధ్వర్యంలో అభ్యర్థుల చేత ప్రమాణం చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గా వేణుగోపాల్ నర్వ, వైస్ ప్రెసిడెంట్ చిపిరి చంద్ర శేఖర్ యాదవ్, జనరల్ సెక్రటరీ గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ అంతరం నర్సింలు, లైబ్రేరియన్ సెక్రటరీ బొమ్మగాల రమేష్, కోశాధికారి ఎల్. లింగం గౌడ్, మహిళా సెక్రటరీ జయమ్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ రహీమ్ ఉద్దీన్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పబ్బే శ్రీశైలం, రెవెల్లి విజయ్ కుమార్ గౌడ్, విజయ్ భాస్కర్, బేరీ శ్రీనివాస్, పత్లవత్ రూప సింగ్ షాద్ నగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది. మాజీ బాడీ నూతన కమిటీకి బాధ్యతలను అప్పగించారు. నూతన ప్రెసిడెంట్ వేణుగోపాల్ నర్వ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ కు సీనియర్ న్యాయవాదుల సహాయ సహకారాలు ఉండాలని అలాగే ఇప్పటి వరకు ఉన్న కమిటీ ప్రెసిడెంట్ రాజాశేఖర్ రాజు మరియు కమిటీ బాగా పనిచేసిందని .అలాగే మేముకూడ ఇంకా చాలా పని చేస్తాము మాటల్లో కాకుండా చేతల్లో చేస్తాము అని మాట ఇస్తున్నాను దీని ప్రతీ ఒక్కరూ సహాయ సహకారాలు మరియు మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ మా నూతన కమిటీ పై ఉంచాలని కోరుతున్నాను సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ వారికి కావాల్సిన అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని మాటిస్తున్నాను అని తెలియజేస్తున్నాము. జనరల్ సెక్రటరీ గుండుబావి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బార్ అసోసియేషన్లో అడ్వకేట్లకు ఎలాంటి సమస్యలు, పిర్యాదులు ఉన్న కమిటీ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి నాశక్తి మేరకు తీర్చడానికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తాను. ఎలక్షన్ కమిషన్ ఆఫీసర్ ఎండి ఖలీల్ మరియు చిరా మధుసూదన్ రావు ఎలక్షన్ ఎలాంటి అవతారాలు లేకుండా సజావుగా నిర్వంచారు. అలాగే సబ్స్క్రిప్షన్ ఫీస్, నామినేషన్ ఫీస్, మెంబర్షిప్ ఫీస్ అంత మొత్తం డబ్బులు నూతన కమిటీ కి అందజేయడం జరిగింది. వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ప్రమాణ స్వీకార అనంతరం గవర్నింగ్ బాడీ సభ్యులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ, న్యాయ దేవత విగ్రహాలకు పూలమాలలు వేసి సత్కరించడం జరిగినది.

# దేవాలయ భూముల తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలి





**- బీజేపి నేత తల్లోజు ఆచారి**

**కల్వకుర్తి, ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామంలో రామగిరి దేవాలయ భూముల్లో అనుమతి లేకుండా జరుగుతున్న భారీ తవ్వకాలు గ్రామస్తుల ఆగ్రహానికి గురి చేశాయి. కొంతమంది కాంట్రాక్టర్లు ఇష్టారీతిన, ఎలాంటి అధికార అనుమతులు లేకుండా ఈ తవ్వకాలను నిర్వహిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. ఈ పరిణామాన్ని గమనించిన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు, బిజెపి నేత తల్లోజు ఆచారి, ఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఆయన వెంట పలువురు బిజెపి నాయకులు కూడా ఉన్నారు. వెంటనే ఈ సమస్యపై సంబంధిత గ్రామ సచివాలయాధికారులు, ఎమ్మార్వో, సీఐ, ఎంపీడీవోలతో సమావేశమై, తవ్వకాలను నిలిపివేసి దేవాలయ భూములను రక్షించాల్సిందిగా వినతిపత్రం సమర్పించారు. తల్లోజు ఆచారి ఈ సందర్భంగా స్పందిస్తూ, ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్న తవ్వకాలను నిర్లక్ష్యంగా చూస్తున్న స్థానిక ఎమ్మెల్యే తీరు దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, తగిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, కార్యదర్శి నర్సిరెడ్డి, మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రామగిరి దేవాలయ భూములను రక్షించడం తమ దౌత్యమని గ్రామస్తులు ఉద్ఘాటించారు.

# ఇందిరమ్మ గృహాలు త్రాగునీటిపై సమీక్ష సమావేశం



**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గుండాల ఇందిరమ్మ గృహాలు త్రాగునీటి పై సమీక్ష సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్య లు పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఎంపీడీవో పి దేవేంద్రరావు మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ నిర్మాణంలో లబ్ధిదారుల ఎంపిక లో ఎలాంటి పొరపాటు జరగకుండా అర్హులైన వారిని గుర్తించాలని ట్రాక్టర్ జెసిపి ఐదు ఎకరాల భూమి టాటా ఏసీ వరి కోత మిషన్ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కలిగి ఉన్న వారి కి ఇందిరమ్మ గృహాల కు అర్హులు కారని అన్నారు గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన చోట గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ మోటార్లను లీజుకు తీసుకొని గ్రామానికి అవసరమైన త్రాగునీరు అందించాలని అన్నారు గ్రామపంచాయతీలో అవసరమైన చోట నీళ్ల ట్యాంకర్లతో నీరు అందించవలసిన బాధ్యత మీపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ మల్లయ్య ఆర్డబ్ల్యూసీ ఏ ఈ ఆనంద్ మండల పశువైద్యాధికారి యాకూబ్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ లు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఆధ్వర్యంలో భూభారతి అవగాహన సదస్సు




**వంగూరు, ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూలు జిల్లా వంగూరు మండలంలోని పోల్కంపల్లిలో తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఆధ్వర్యంలో భూభారతి అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. రైతు వేదిక సభాస్థలిలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి హాజరై భూభారతి చట్టంపై వివరణ ఇచ్చారు. ఆయనతో పాటు కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి, రాములు నాయక్, ఎం. సునీల్ కుమార్, చెవిటి వెంకన్న, నరసింహారెడ్డి, రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, భవాని రెడ్డి పాల్గొన్నారు. ఈ సదస్సు పురస్కరించుకుని, భూభారతి చట్టం రైతుల సంక్షేమానికి తెరలేపిందని కమిషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా భూమి రికార్డుల సవరింపు, బోనస్ పథకాలు, జిపిఎస్ ఆధారిత సర్వేలు వంటి విభిన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి రైతుల సమస్యలు తీర్చబడుతాయని వివరించారు. రైతులకు గౌరవప్రదమైన జీవనం సులభతరం చేయడమే ఈ చట్ట లక్ష్యమని వారు పేర్కొన్నారు. కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ రైతాంగానికి గొప్ప ముందడుగుగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. ఈ చట్టం ద్వారా భూమి యజమానుల హక్కులను రక్షించడం, వివాదాల పరిష్కారం, భూమి రికార్డుల డిజిటలైజేషన్ వంటి పరిష్కారాలను అందుబాటులోకి తెచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు రైతులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భూభారతి పోర్టల్ ద్వారా భూమి రికార్డుల నిర్వహణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని, భూమి సమాచారాన్ని జాగ్రత్తంగా చూసుకునేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని వారు అభిప్రాయపడ్డారు. సదస్సు అంతటా సాంకేతిక పరిజ్ఞానాల ప్రాముఖ్యత, భూభారతి చట్టం ప్రయోజనాలపై సమగ్రంగా చర్చించడం జరిగింది.

# ఎండ తీవ్రతలో ప్రజల రక్షణకు చర్యలు తీసుకోండి



**ప్రజా ప్రభుత్వానికి సామాజిక కార్యకర్త నరేష్ దండు విజ్ఞప్తి**




**హైదరాబాద్, ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
"రాబోయే రోజుల్లో ఈ మండుటెండ మరింత భీకరంగా మారబోతోంది. గ్లోబల్ వార్మింగ్ మమ్మల్ని వేళ్లారిస్తోంది. ఇటువంటి సమయంలో ప్రభుత్వ యంత్రాంగం మౌనంగా ఉండకూడదు. నగరాల్లో, పల్లెల్లో, ప్రజలెక్కడ ఎక్కువగా గుమికూడతారో అక్కడ గ్రీన్ మ్యాట్లు, షెడ్లు, నీటి బిందెలు ఏర్పాటు చేయడం తప్పనిసరి." అంటూ సామాజిక కార్యకర్త నరేష్ దండు ప్రభుత్వానికి గట్టిగాభిమాన విజ్ఞప్తి చేశారు. నగరంలోని బస్టాండ్‌ల దగ్గర చిన్న చిన్న వ్యాపారులు ఎండలో తడిసి ముద్దవుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర బైకులపై నిలబడి ఉన్న యువకులు, మహిళలు గంటల తరబడి ఎండకు ఎదురొడ్డి నిలబడుతున్నారు. రోజువారీ కూలీలైతే చేతిలో పనిలేక భయంకరమైన ఎండలోనూ బయట పనిచేయాల్సి వస్తోంది. "ఒక రోజు ముందే ఖైరతాబాద్‌లో ఓ పెద్దమ్మ తను చిల్లర కొలతల కోసం వచ్చినప్పుడు ఎండకు తాళలేక సడన్‌గా పడిపోయింది. జనం చుట్టూ గుమికూడి 108 కి కాల్ చేశారు. అప్పటికే వేడితాపానికి ఆమె గుండె బలహీనమైంది." అని నరేష్ దండు ఉదాహరణగా చెప్పారు. ఇటు పట్నంలోనే కాదు, పల్లెలో పరిస్థితి బాగోలేదు. చెట్లు నరికివేసిన తరువాత గ్రామాల్లో నీడ కూడా కనబడడం లేదు. "ఒకప్పుడు చెట్టు కింద పిల్లలు ఆడుకుంటూ, పెద్దలు ఊపిరి పీల్చుకునే రోజులు ఉండేవి. ఇప్పుడు ఒక తాటి చెట్టు కోసం గ్రామ సెంటర్ చుట్టూ తిరుగాల్సిన పరిస్థితి. పక్షులకే గుడ్డులే లేవు, మరి మనకు ఎలా ఉండగలుగుతుంది?" అని ఆవేదన వ్యక్తం చేశారు.



తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ వంటి రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ముందస్తుగా స్పందించి ముఖ్యమైన ప్రాంతాల్లో గ్రీన్ షెడ్లు ఏర్పాటు చేశాయని గుర్తుచేశారు. "వాళ్లు గెలుస్తున్నారు ఎందుకంటే వాళ్ల ప్రభుత్వాలు ప్రజల జీవితం విలువైనదని అర్థం చేసుకున్నాయి. మన రాష్ట్రంలో ప్రజలు తడిసి ముద్దవుతుంటే, ప్రభుత్వం మాత్రం తల దాచుకుంటోంది." గతంలో మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ హైటెక్ సిటీలో ప్రయోగాత్మకంగా కొన్ని కూల్ రూఫ్స్ ఏర్పాటు చేసినా, అది పరిమితమైన ప్రాజెక్టుగా మిగిలిపోయిందన్నారు. "ఇప్పుడు మాటలు కాదు, చర్యలు కావాలి. ప్రజలు వేడిలో కాలిపోతుంటే ప్రకటనలు ప్రజలకు ఉపశమనం ఇవ్వవు" అని వ్యాఖ్యానించారు. తీవ్రంగా పెరిగిన ఉష్ణోగ్రతలతో ఆసుపత్రులు వృద్ధులతో, పిల్లలతో, వేడి దెబ్బ తగిలిన బాధితులతో నిండిపోతున్నాయని చెప్పారు. "ఈ సమస్యను బలహీనుల సమస్యగా చూడకూడదు. ఇది మనం అంతా కలిసి ఎదుర్కొనాల్సిన సాంఘిక విపత్తు. అందుకే ప్రభుత్వం ప్రతి జిల్లాలో, ప్రతి మండల కేంద్రంలో ప్రజలు తాకే ప్రదేశాల్లో గ్రీన్ మ్యాట్లు, నీటి వసతులు, ఫస్ట్‌ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి." ఇంకా రెండు నెలలు ఎండాకాలం ఉంది. వర్షం రాకపోతే భూతాపం తగ్గదు. వర్షం వచ్చినా వడదెబ్బలు తగ్గకపోవచ్చు. "చిన్న ఉద్యోగాల కోసం బయటికొచ్చే మహిళలు, స్కూల్‌కి వెళ్లే పిల్లలు, రోజువారీ కూలీలు – వీళ్లందరికి జీవితం అగ్నిపరీక్షలా మారుతోంది. ఈ వేళ ప్రభుత్వ స్పందన అనివార్యం" అని నరేష్ దండు అన్నారు.

# డోలి ఎల్లమ్మ ప్రథమ వర్ధంతి

**-నివాళులు అర్పించిన మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు.... లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం తదితరులు.**



**మహబూబాబాద్ ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహబూబాబాద్ మాజీ బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షులు డోలి లింగు బాబు, నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ తల్లి డోలి ఎల్లమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి నివాసంలో జరిగిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించిన మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా, ఎకనామిక్స్ లెక్చరర్ బొడ్డుపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ ఉపాధ్యాయులు మాందాటి మధుసూదన్ రావు, న్యాయవాది వడ్లకొండ సుభాష్, టిఆర్ఎస్ నాయకులు ముత్యం వెంకన్న తథితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**రఘునాథపల్లి: ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్ర ప్రభుత్వం గర్భిణిలకు, బాలింతలకు, చిన్నారులకు అంగన్వాడీ సెంటర్లలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్ వాడీ టీచర్లు సూచించారు. రఘునాథపల్లి మండలంలోని జాఫర్ గూడెం, వెల్ది అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఆరోగ్యం ఉండాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల తల్లులు, గర్భిణిలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అలాగే పిల్లలు వయస్సు తగ్గట్టుగా ఎదుగతారని అన్నారు. ఈకార్యక్రమంలో వెల్ది గ్రామంలో అంగన్వాడీ టీచర్లు కె.రజిత, బి.లావణ్య, ఆర్.యాదలక్ష్మీ, జాఫర్ గూడెంలో జరిగిన కార్యక్రమంలో సెక్టర్ సూపర్ వైజర్ బి.సరస్వతి, అంగన్వాడీ టీచర్ రజిని, పంచాయితీ కార్యదర్శి కోటీశ్వర్. అంగన్వాడీ సూపర్ వైజర్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యా విధానంను మెరుగు పరచాలి

**-గిరిజన సంక్షేమ శాఖ డిడి..... దేశీరాం నాయక్.**




**మహబూబాద్ ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని రెడ్యాల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రధానఉపాధ్యాయులు, వార్డెన్లో సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గూగులోతు దేశీరాం నాయక్ పాల్గొని మాట్లాడుతూ రాబోయే నూతన (2025,2026) విద్య సంవత్సరంలో అన్ని ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాల ప్రధానోపాధ్యాయులు హాస్టల్ వార్డెన్ లతో సమీక్ష నిర్వహించడం జరిగింది. విద్యార్థుల యొక్క విద్యా విధానంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల యొక్క ఎన్రోల్మెంట్ ప్రక్రియను పూర్తిస్థాయిలో నమోదు చేసి వేసవికాలంలో గ్రామాలలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల వసతి గృహాలపై అవగాహన కల్పించి మెరుగైన విద్య ఆహారం అందిస్తున్నట్లు విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. పాఠశాల వసతి గృహాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పాఠశాల లో మైనర్ రిపేర్లు ఉన్న మెరుగుపరుచుకోవాని వారు సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎంఓ రాములు నాయక్ ఏటిడిఓ జిసిడిఓ డిప్యూటీ ఈవో అన్ని ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాస్టల్ వార్డేన్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కమిషన్ ఆధ్వర్యంలో భూ భారతి అవగాహన సదస్సులు.





-సీఎం జిల్లా నుండే శ్రీకారం చుట్టిన రైతు కమిషన్.
-భూ భారతితో తొలగనున్న భూ చిక్కులు: రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి .
-భూ భారతి అవగాహన సదస్సులకు రైతుల నుండి మంచి స్పందన.
-విజయవంతగా ముగిసిన రైతు కమిషన్ పర్యటన.



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్ కర్నూల్ జిల్లాలో రైతు కమిషన్ పర్యటన విజయవంతంగా సాగింది. భూ భారతి పోర్టల్ అవగాహన సదస్సు ను సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డి పల్లి నుండే శ్రీకారం చుట్టారు. ఈరోజు ఉదయం హైదరాబాద్ నుండి కొండారెడ్డి పల్లికి చేరుకున్న రైతు కమిషన్ కు కొండారెడ్డి పల్లి రైతులు ప్రజలు ఘస్వాగతం పలికారు. స్థానిక హనుమాన్ టెంపుల్ లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొండారెడ్డి పల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ధాన్యం సేకరణ కేంద్రాన్ని రైతు కమిషన్ చైర్మన్, సభ్యులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. అనంతరం వంగూరు మండలం పోల్కం పల్లి గ్రామం లోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో రైతు కమిషన్ బృందం పాల్గొంది. ధరణి ప్లస్ లో భూ భారతి తీసుకొచ్చినట్లు రైతులకు కమిషన్ వివరించింది. భూ భారతి తో ఏండ్ల తరబడిగా ఉన్న భూ సమస్యలన్నీ పరిష్కారం కానున్నట్లు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కున్న విషయాలన్ని గుర్తుచేశారు. కొత్తగా వచ్చిన భూ చట్టం అన్ని సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. దానికోసం త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి, భూమి సునీల్ కుమార్, భవానీ రెడ్డి మాట్లాడుతూ.. భూ భారతి పోర్టల్ ప్రత్యేకతలు రైతులకు వివరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఎక్కడికి పోవాల్సిన అవసరం లేదని, అధికారులే గ్రామాల్లోకి వచ్చి పరిష్కరిస్తారని కమిషన్ సభ్యులు స్పష్టం చేశారు. అక్కడి నుండి వంగూరు ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి భూ భారతి పోర్టల్ ను పరిశీలించారు. అక్కడ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని అధికారులకు భూ భారతి పోర్టల్ ఏర్పాటు కు గల కారణాలు, ప్రభుత్వం యొక్క ఆలోచనావిధానం పై దిశానిర్దేశం చేశారు. అక్కడి నుండి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కు చేరుకుంది రైతు కమిషన్ బృందం. కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ అధికారుల కోసం ప్రత్యేకంగా భూ భారతి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లాకు సంబందించిన రెవెన్యూ అధికారులు భూ భారతి అమలు పక్కాగా చేయాలనీ, రైతులకు సత్వర న్యాయం చేసేలా పనిచేయాలన్నారు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కెవిఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, రాములు నాయక్, భూమి సునీల్ తోపాటు అడిషనల్ కలెక్టర్ అమర్నాధ్, జిల్లాకు సంబంధించిన రెవెన్యూ అధికారులు, రైతు కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోవిందు, అగ్రికల్చర్ అధికారి హరి వెంకట ప్రసాద్, అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో రైతు కమిషన్ ప్రత్యేక సమావేశమైంది. రైతుల కోసం నిబద్దతతో పనిచేయాలని కమిషన్ దిశానిర్దేశం చేసింది.

# జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**



కల్వకుర్తి పట్టణ పరిధిలోని తాండ గ్రామంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యను అభ్యసించిన గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల శంకుస్థాపన మరియు జై బాపు జై భీమ్ జై జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి సోమన్న సురేందర్ రెడ్డి కాయితి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ మల్లికార్జున్ కార్గే ఆదేశాల మేరకు రాష్ట్రంలో బిజెపి అనుసరిస్తున్న వైఖరిని ప్రజలకు అవగాహన కల్పించాలని అదేవిధంగా రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ బిజెపి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన పాలనను ప్రజలకు వివరించాలని లక్ష్యంతో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమము గడపగడపకు వివరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారము కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివరించాలని కాయితి విజయ్ కుమార్ రెడ్డి వివరించారు అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక సంక్షేమ పథకాలు ఇవ్వనట్టు ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతుండడం సిగ్గుచేటని వివరించారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ పార్టీకి చీమకుట్టినట్టు కూడా కనబడుటలేదు అని వివరించారు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అదేవిధంగా 500 కు గ్యాస్ సిలిండర్ రేషన్ కార్డు. ఇందిరమ్మ ఇల్లు మరియు.చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టింది అదేవిధంగా ఇకనైనా బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ ఒకే గొడుగు పక్షులు కనుక వారి మాటలు నమ్మవలసిన అవసరం లేదు అని వివరించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు తదితరులు.పాల్గొన్నారు

# సొరంగంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

-55 రోజులు దాటినా జాడలేని మృతుల ఆనవాళ్లు
-రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీ ఏర్పాటు


**హైదరాబాద్ ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**



ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న వారి కోసం 55 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరి 50 మీటర్ల ప్రాంతం వరకు 800 టన్నుల ఇనుము, 1200 క్యూబిక్ మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలను తొలగించారు. మిగిలిన ప్రాంతం చాలా ప్రమాదకరంగా ఉందని, మిగిలిన వ్యర్థాలను తొలగిస్తే ప్రతికూల పరిణామాలు ఎదుర్కోవాల్సి రావొచ్చని జీఎస్ఐ హెచ్చరించింది. సహాయక చర్యలు కొనసాగిస్తే సహాయక చర్యల్లో పాల్గొనే వారికి ప్రమాదం ఎదురుకావచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. వీటన్నింటి నేపథ్యంలో అవసరమైన అనుమతులు తీసుకొని సహాయక చర్యలు చేపట్టాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది.ఈ క్రమంలో ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యల పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయం మేరకు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ కమాండెంట్, ఎన్జీఆర్ఐ డైరెక్టర్, జీఎస్ఐ డిప్యూటీ– డైరెక్టర్ జనరల్, ఎన్సీఎస్ డైరెక్టర్, బీఆర్‌వో కల్నల్ పరీక్షిత్ మెహ్రా, తెలంగాణ పీసీసీఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ అదనపు డీజీ, సీడీవో సీఈ, నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ, ఎస్ఎల్‌బీసీ చీఫ్ ఇంజినీర్, నిపుణులు సాంకేతిక కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలోని చివరి 30 నుంచి 50 మీటర్ల క్రిటికల్ జోన్‌లో ఉన్న రాతి పొరల స్థితి కారణంగా ఆ ప్రాంతంలో ఎలాంటి సహాయక చర్యలు చేపట్టవద్దని జీఎస్ఐ సూచించింది. ఈ నేపథ్యంలో ఆ క్రిటికల్ జోన్‌లో అనుసరించాల్సిన కార్యాచరణ, వ్యూహాల రూపకల్పనకు ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. నిర్దిష్ట గడువులోగా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీసి కుటు–బసభ్యులకు అప్పగించేలా కమిటీ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. సహాయక చర్యల్లో అపాయం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా కమిటీ– సూచనలు చేయాల్సి ఉంటుంది.

# గ్రూప్-1 పరీక్షల్లో భారీ స్కామ్


సీబీఐ విచారణ జరిపించాలి: పాడి డిమాండ్



**హైదరాబాద్, ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

గ్రూప్–1 పరీక్షల్లో భారీ స్కామ్ జరిగిందని బీఆర్ఎస్ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. మొత్తం 21,093 మంది మెయిన్స్ పరీక్ష రాస్తే.. 21,103 మందికి ఫలితాలు ఎలా ఇచ్చారని అన్నారు. ఆ 10 మంది అదనంగా ఎలా వచ్చారని ప్రశ్నించారు. పరీక్ష రాసిన వాళ్ళకంటే ఎక్కువ మందికి రిజల్ట్ ఇస్తారని నిలదీశారు. ఉర్దూ మీడియంలో మొదటగా 9 మంది అని చెప్పి.. తర్వాత 10 అంటున్నారు.. ఒక్కరు ఎలా పెరిగారని క్వశ్చన్ చేశారు. యూపీఎస్సీలో ప్రిలిమ్స్‌కు, మొయిన్స్ కు ఒకేటే హాట్ టికెట్ ఉంటుందని.. మరీ ఇక్కడ ప్రిలిమ్స్, మెయిన్స్‌కు ఎందుకు వేర్వేరుగా హాల్ టికెట్ నెంబర్లు ఇచ్చారన్నారు. కమిషన్ల తీసుకోని ఫలితాలు ఇచ్చారని ఆరోపించారు. 438 సిరీస్‌లో ఉన్న వారందరికీ ఒకే మార్కులు ఎలా వస్తాయన్నారు. కాంగ్రెస్ నేత రాములు నాయక్ కోడలికి మల్టీ జోన్‌లో ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. తన కోడలు పరీక్షల కోసం 18 గంటలు చదివిందని రాములు నాయక్ చెప్పారు. ఆయన కోడలు మాత్రం రోజు 5 గంటలు చదివానని చెప్పింది. ఇద్దరిలో ఎవరు చెప్పేది నిజమని ప్రశ్నించారు. కోటి ఉమెన్స్ కాలేజ్‌లో అమ్మాయిలు మాత్రమే పరీక్షా రాశారని.. ఈ సెంటర్లో పక్కా స్కామ్ జరిగిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విభాగాల్లో ఫెయిల్ అయ్యిందని.. స్కాములు చేస్తోందని అన్నారు.

# గాజాపై వేయబోయి సొంత ప్రజలపై బాంబు వేసుకున్న ఇజ్రాయెల్..!



**ఇజ్రాయెల్ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ఇజ్రాయెల్–హమాస్ మధ్య పోరు ఇంకా కొనసాగుతూనే ఉంది. హమాస్‌ను తుదముట్టించే లక్ష్యంతో ఏడాదిన్నర కాలంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. గాజా పై వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఒక అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ కు చెందిన ఫైటర్ జెట్ జారవిడిచిన ఓ బాంబు పొరపాటున సొంత ప్రజలు నివసిస్తున్న ప్రాంతంలో పడింది.గాజా సరిహద్దులో ఇజ్రాయెల్ ప్రజలు నివసించే నిర్ యిట్జాక్ ప్రాంతంలో ఐడీఎఫ్ యుద్ధ విమానం బాంబును జారవిడించింది. గాజా మిషన్ కోసం వెళ్తున్న విమానం నుంచి బాంబు జారిపడిపోయింది. సాంకేతిక లోపం కారణంగా ఈ తప్పిదం జరిగిందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇజ్రాయెల్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ ప్రకారం.. యిట్జాక్ ప్రాంతంలో 550 మంది ప్రజలు నివసిస్తున్నారు. అయితే బాంబువల్ల వారిలో ఎవరికీ ఏమీ కాలేదని తెలిసింది. కాగా ఇటీవల గాజా పర్యటన సందర్భంగా నెతన్యాహు తన సైన్యాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ తగులుతూనే ఉందన్నారు. బందీలను అందరినీ విడుదల చేయాలని తాము హమాస్‌పై ఒత్తిడి చేస్తున్నామని, మా యుద్ధ లక్ష్యాలన్నింటిని సాధించుకోవాలని పోరాడుతున్నామని ఆయన వ్యాఖ్యానించారు.

# గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు చిన్నారులు దుర్మరణం



**బీహార్ ఏప్రిల్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు పదేళ్లలోపు చిన్నారులు దుర్మరణం పాలైన ఘటన బీహార్ లోని ముజఫర్‌పూర్ జిల్లా లో బుధవారం చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇంట్లో వంట చేస్తూ తల్లి బయటికి వెళ్లిన సమయంలో మంటలు సిలిండర్‌కు అంటుకుని పేలుడు సంభవించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.వివరాల్లోకి వెళ్తే.. ముజఫర్‌పూర్ జిల్లాలోని బరియార్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోగల రాంపూర్‌మని గ్రామానికి చెందిన మహిళ ఇంట్లో వంట చేస్తూ మిగతా వంటపాత్రలు కడిగేందుకు బయటికి వెళ్లింది. అదే సమయంలో స్టవ్ మంటలు సిలిండర్‌కు అంటుకుని పేలిపోయింది. దాంతో ఇంట్లో ఉన్న నలుగురు చిన్నారులు బ్యూటీ కుమారి (8), విపుల్ కుమార్ (5), సృష్టి కుమారి (4), హన్సిక కుమారి (3) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని చెప్పారు. కాగా ఈ పేలుడు ఘటనలో మరణించిన చిన్నారుల కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున మొత్తం 16 లక్షలు అందజేయనున్నట్లు ముజఫర్‌పూర్ జిల్లా కలెక్టర్ తెలిపారు.